# MALINENI PERUMALLU

**EDUCATIONAL SOCIETY'S GROUP OF INSTITUTIONS**

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUK, Kakinada)

**(Integrated Campus: Engineering, MBA & B.Pharmacy)**

**Pulladigunta (Vil), Vatticherukuru (Md), Prathipadu Road, Guntur – 522 017 A.P.**

Ph:0863-2286344,E-Mail: principal_7w@yahoo.com, Website:www.mpesguntur.com


---

# HACKATHON

# By

# The Department of ECE

**Department of ECE has conducted Hackathon on Internet of Things in association with orange labs. First they have conducted 5 days Boot camp. Then 1 day Ideathon after having ideas and approval of Ideas we have conducted a marathon 36 hour hackathon which is implementation session of the idea of our students.**








# ఐవోటీతో ఉపాధి

**పుల్లడిగుంట (వట్టిచెరుకూరు)న్యూస్‌టుడే:** ఐవోటీతో విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి రంగాలలో స్థిరపడేందుకు కావాల్సిన అనుభవాలను పొందడానికి మార్గాలు ఉన్నాయని ఆరంజ్ లాబ్స్ ఎండీ మధు అన్నారు. మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే ఐవోటీ సదస్సు ప్రారంభ సదస్సులో ఆయన ప్రసంగించారు. తాజాగా వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉత్తమ ఆలోచనలతో విద్యార్థులు జీవితంలో స్థిరపడొచ్చని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు, డైరెక్టర్ వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాళ్లు అప్పారావు, శ్రీనివాసకుమార్, విభాగాధిపతి గౌతమిలు పాల్గొన్నారు.



**జ్యోతి వెలిగిస్తున్న మధు**


Department of ECE
"Internet of Things"
Bootcamp






# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలి

● ఎఫ్ట్రానిక్స్ సంస్థ సీఈవో దాసరి రామకృష్ణ



హ్యాక్‌దాన్‌లో పాల్గొన్న విద్యార్థులు

వట్టిచెరుకూరు, సెప్టెంబరు 28: ఇంజనీరింగ్ విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు సరిపడే జ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఎఫ్ట్రానిక్స్ సంస్థ సీఈవో దాసరి రామకృష్ణ సూచించారు. ఈ కాలంలో ఇంజనీరింగ్ విద్యాభ్యాసంలో నేర్చుకుంటున్న విజ్ఞానమంతా ప్రస్తుత కాలానికి అనుగుణంగా సాంకేతికతను నేర్పడం లేదన్నారు. వట్టిచెరుకూరు మండలంలోని పుల్లడిగుంట మలినేని పెరుమాళ్ళ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 36 గంటల నిర్విరామ హాకథాన్ ప్రారంభమైంది. విద్యా సంస్థల ఛైర్మన్ మలినేని పెరుమాళ్ళ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెరుమాళ్ళ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇలాంటి అధునాతన సాంకేతికతతో కూడిన కార్యక్రమాలను నిర్వహించే జిల్లాలోని అతి తక్కువ కళాశాలలో మలినేని ఒకటన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనను వెలికి తీయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ డీన్ సంజయ్ సుమన్, ప్రిన్సిపాల్ శ్రీనివాసకుమార్, అకడమిక్ అడ్వయిజర్ ప్రొఫెసర్ కిషోర్ బాబు, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ విజయసారథి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్వేత, టీపీవో హేమాచౌదరి, సౌమ్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది దాసరి రామకృష్ణను శాలువ కప్పి సత్కరించారు.

# 36 గంటల హేకథాన్ ప్రారంభం

**పుల్లడిగుంట (వట్టిచెరుకూరు):** మండలంలోని పుల్లడిగుంటలోని మలినేని పెరుమాళ్ళ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విద్యార్థుల కోసం 36 గంటల హేకథాన్‌ను ఎఫ్ట్రానిక్స్ సీఈవో రామకృష్ణ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్ళు, డైరెక్టర్ పి.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ శ్రీనివాస కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు గొప్ప ఆలోచనలతో ముందుకు రావాలి

## ● ఆరెంజ్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మధు



విద్యార్థులతో ఆరెంజ్ ల్యాబ్స్ అధినేత మధు

వట్టిచెరుకూరు, సెప్టెంబరు 22: విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు రావాలని ఆరెంజ్ రీసెర్చ్ ల్యాబ్ అధినేత డాక్టర్ మధు తెలిపారు. మండలంలోని పుల్లడిగుంట మలినేని పెరుమాళ్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఐడియాథాన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తాము హాకథాన్‌లో ఆచరణాత్మకంగా రూపొందించబోయే ఆలోచనలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ విజయ సారథి మాట్లాడుతూ 28, 29 తేదీల్లో హాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల ఆలోచనలకు ఆ రోజు ఆచరణలోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు, డైరెక్టర్ డాక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాసకుమార్, అకడమిక్ అడ్వయిజర్ ప్రొఫెసర్ జే కిషోర్ బాబు, శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను పెంపొందించాలి



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

**పుల్లడిగుంట (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే:** మండలంలోని పుల్లడిగుంట మలినేని పెరుమాళ్ళ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఐడియా థాన్ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన ఆరంజ్ ల్యాబ్స్ అధినేత మధు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు



